www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 4 జనవరి 2025

5

తూర్పుగోదావరి

సైన్స్ ఫెయిర్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం రూరల్ బాలాజీపేట సమీపంలోని శ్రీ సత్యసాయి గురుకులంలో 4, 5 తేదీల్లో సౌత్ ఇండియా సైన్స్ ఫెస్ట్ లో భాగంగా నిర్వహించబోయే జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. ఈ మేరకు నిర్వాహక కమిటీలతో గురుకులంలో సమీక్ష నిర్వహించారు. శనివారం ఉదయం 9 గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థులందరూ వారి వారి ఎగ్జిబిట్ల వద్ద సమయానికే చేరుకోవాలని సూచించారు. శుక్రవారం సాయంత్రమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తయ్యిందన్నారు. ప్రదర్శనకు హాజరయ్యే ఉపాధ్యాయులు విద్యార్థులు అందరికీ అల్పాహారం భోజన సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి గురుకులం కరస్పాండెంట్ శ్యామ్ సుందర్ , ప్రిన్సిపల్ గురయ్య, జివిఎన్ఎస్.నెహ్రూ పాల్గొన్నారు.

పేపరు మిల్లులో సమ్మె సైరెన్

ఏడేళ్లుగా నోచుకోని వేతన ఒప్పందం

పాలనా యంత్రాంగం ఆదేశాలు బేఖాతర్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాజమహేంద్రవరంలోని ఎపి పేపరు మిల్లులో మరోసారి సమ్మె సైరన్ మోగింది. వేతన ఒప్పందంపై యాజమాన్య నిరంకుశ వైఖరిని నిరిసిస్తు కార్మికులు ఆందోళన పట్టారు. గురువారం రాత్రి షిష్ట నుంచి ప్రారంభమైన ఈ ఆందోళన రెండో రోజుకు చేరుకుంది. ఎపి పేపరు మిల్లు ఆవరణలోనే కార్మికులు శాంతియుతంగా ఆందోళనలు ప్రారంభించారు. తమ రోజువారీ పనులను నిలిపివేశారు. యాజమాన్యం మెయిన్ గేటు వద్ద పోలీసులను ఏర్పాటు చేసి రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులను సైతం లోనికి వెళ్లనీయకుండా అడ్డుకుంది. జిల్లాలో భారీ పరిశ్రమల్లో ఒకటైన ఎపి పేపరు మిల్లులో కార్మిక చట్టాలకు కొన్నేళ్లుగా యథేచ్ఛగా తూట్లు పడుతున్నాయి. పేపరుమిల్లులో 728 మంది పర్మినెంట్ కార్మికులు, సుమారు 2 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారు. 1972 నుంచి 2019 వరకు 14 వేతన ఒప్పందాలు జరిగాయి. కార్మికుల కష్టంతో ఫ్యాక్టరీ రూ.1,300 కోట్ల లాభాల్లో ఉన్నా యాజమాన్యం కార్మికుల డిమాండ్‌ను పట్టించు కోవడంలేదు. కార్మికుల డిమాండ్ ఆమోదిస్తే వేతనాల ద్వారా రూ.36 కోట్లు మాత్రమే అదనంగా చెల్లించాల్సి వస్తున్నా యాజమాన్యం మొండి వైఖరి వీడట్లేదు. దీంతో మిల్లు లాభాల బాటలో ఉంటే కార్మికులు కష్టాల బాటలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లు నూతన వేతన ఒప్పందంపై 14 కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్నాయి.

చర్చలు పలు మార్లు విఫలం

పలు మార్లు యాజమాన్యంతో జరిపిన చర్చలు సైతం విఫలం అయ్యాయి. గతేడాది మార్చిలో 22 రోజులు పాటు కార్మికులు సమ్మె చేపట్టారు. ఆ సందర్భంగా అప్పటి కలెక్టరు మాధవీలత అధ్యక్షతన జరిగిన చర్చలలో మూడు వారాల్లో సమస్య పరిష్కరిస్తామని యాజమాన్య ప్రతినిధులు హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు సమ్మె విరమించారు. అప్పటి నుంచి దశల వారీగా అనేక చర్చలు జరిగినా ఫలితం లేకపోయింది. జిల్లా మంత్రి కందుల దుర్గేష్ నాలుగు నెలల కిందట కార్మికులు, అధికారులు, మిల్లు యాజమాన్య ప్రతినిధులు, కార్మికశాఖ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. 14 కార్మిక సంఘాల ప్రతినిధులు మిల్లు కార్మికులకు రూ.10,500 వరకూ పెంచాలని డిమాండ్ చేశాయి. ఈ సమావేశానికి హాజరైన మిల్లు ఈడీ ముఖేష్ జైన్ కార్మికులకు రూ.3250 మాత్రమే పెంచుతామని చెప్పారు. దీనిపై చర్చ జరగ్గా తదుపరి సమావేశానికి ఒక కొలిక్కి రావాలని నిర్ణయించారు అయితే గతేడాది డిసెంబర్ 24న కలెక్టరేట్‌లో ఎంపీ పురంధేశ్వరి, మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బలరామకృష్ణ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ల సమక్షంలో మిల్లు కార్మిక సంఘాలు, యాజమాన్య ప్రతినిధులతో రెండో సారి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈడీ ముఖేష్ జైన్ పాల్గొనలేదు. ఆయన తరపున హాజరైన ప్రతినిధులు రూ.3500 మాత్రమే పెంచుతామని ప్రకటించారు. దీనిని కార్మిక సంఘాలతో పాటూ మంత్రి, ప్రజాప్రతినిధులు సైతం వ్యతిరేకించారు.కార్మిక సంఘాలు రూ.10,500 పెంచాలని డిమాండ్ చేసినా యాజమాన్యం సానుకూలంగా స్పందించలేదు.

మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.14 కోట్లు బకాయి

రాజమహేంద్రవరం మున్సిల్ కార్పొరేషన్‌కు ఎపి పేపరు మిల్లు యాజమాన్యం అక్షరాలా రూ.14 కోట్లు బకాయి ఉంది. ప్రస్తుత బకాయి 12 సంవత్సరాలుగా ఉన్నట్లు తెలుస్తోంది. పన్నులో 50 శాతం మాత్రమే చెల్లించడంతో బకాయిలు పేరుకుపోయాయి. ఎపి పేపరు మిల్లు సుమారు 118 అసెస్‌మెంట్‌లు ద్వారా మున్సిపల్ కార్పొరేషన్‌కు పన్నులు చెల్లించాలి.

పేపర్‌మిల్లు ప్రధాన ద్వారం

15 ఏళ్లుగా పనిచేస్తున్నా రూ.12 వేలే...

ఎపి పేపరు మిల్లులో కాంట్రాక్టు కార్మికునిగా 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. ఇప్పటికీ పర్మినెంట్ చేయలేదు. నెలకు వేతనం రూ.12వేలు మాత్రమే ఇస్తున్నారు. నిత్యావసర సరుకుల ధరలు గత ఐదేళ్లలో రెండింతలు పెరిగాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేవు. యాజమాన్యం కార్మికుల వేతన ఒప్పందంపై కాలయాపన చేయడం దారుణం. తక్షణమే వేతన ఒప్పందం చేయాలి

- ఆర్.శ్రీనివాసు పేపరు మిల్లు కార్మికుడు

తక్షణమే వేతన ఒప్పందం చేయాలి

ఎపి పేపరు మిల్లు యాజమాన్యం తక్షణమే పాత వేతన ఒప్పందం అమలు చేయాలి. 2020 జులై నుంచి 2023 కాలనికి వేతన ఒప్పందం అమలు కాలేదు. కొత్త వేతన ఒప్పందంపై చర్చలు జరపాలి. గత 14 వేతన ఒప్పందాల్లో ప్రతి సారీ వేతనం పెంచుతూ వచ్చారు. దీన్నే కొనసాగించాలి. సీనియారిటీ ఆధారం కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి. కార్మికుల కష్టంతో లాభాల బాటలో ఉన్న పేపరుమిల్లు యాజమాన్యం అదే కార్మికులు వేతన ఒప్పందంలో మొండి వైఖరి అనుసరించడం దుర్మార్గం. తక్షణమే యాజమాన్యం దిగిరావాలి. సానుకూలంగా స్పందించాలి.

- టి. అరుణ్, జిల్లా ఉపాధ్యక్షులు, సిఐటియు, రాజమహేంద్రవరం

వేలం కేంద్రం వద్ద రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న దామోదర్

50 ఏళ్లుగా రైతులకు సేవలు

గుంటూరు పొగాకు బోర్డు ఆక్షన్ విభాగం అధికారి దామోదర్

ప్రజాశక్తి-గోపాలపురం

50 ఏళ్లుగా పొగాకు బోర్డు ద్వారా రైతులకు అనేక సేవలు అందించామని గుంటూరు పొగాకు బోర్డు ఆక్షన్ విభాగం అధికారి జి. దామోదర్ తెలిపారు. బోర్డు స్థాపించి 50సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం పొగాకు వేలం కేంద్రం వద్ద రైతులకు బోర్డు చేసిన సేవలు వివరించారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ బోర్డు ఏర్పడక ముందు దళారుల హవా నడిచేదన్నారు. వారు డబ్బులు చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేసేవారన్నారు. గుంటూరు పొగాకు బోర్డు వచ్చినప్పటి నుంచి దళారీ వ్యవస్థకు చెక్ పెట్టామన్నారు. సిటిఆర్ఐ శాస్త్రవేత్త కె.సబ్బయ్య మాట్లాడుతూ రైతులకు ఎప్పటి కప్పుడు మేలైన యాజమాన్య పద్ధతులను వివరిస్తూ అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా పొగాకు ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వేలం అధికారి కెవి.రామాంజనేయులు, ఆర్ఎం జిఎల్‌కె.ప్రసాద్, పొగాకు వేలం నిర్వహణాధికారి అమూల్ ఢీ శ్యామ్, రైతు సంఘం నాయకులు గద్దే శేషగిరిరావు, ఇల్లూరి రాంబాబు, మధుమోహన్, రాజు రైతులు పాల్గొన్నారు.

దిక్కుతోచని స్థితిలో ఆరోగ్య సహాయకులు

వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ప్రసాద్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైద్య ఆరోగ్య శాఖలో గ్రామీణ స్థాయిలో దశాబ్ధాలుగా సేవలందించిన ఆరోగ్య సహాయకులున ఏడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారనిఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జివివి.ప్రసాద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పల్లె ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమించేది ఆరోగ్య సహాయకులేనన్నారు. హైకోర్టు తీర్పు పేరుతో వారిని రాత్రికి రాత్రి ఉద్యోగాల నుంచి తొలగించారన్నారు. వందలాది మంది ఆరోగ్య సహాయకుల కుటుంబాలు ఒక్కసారిగా దిక్కుతోచని స్థితిలో రోడ్డున పడ్డాయన్నారు. వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని పిహెచ్‌సిల్లో ఉద్యోగులు తమకు అండగా ఆందోళనలు నిర్వహిస్తున్నారన్నారు. పిహెచ్‌సి డాక్టర్స్ అసోసియేషన్ సైతం సంపూర్ణ మద్దతు తెలిపిందన్నారు. తమ ప్రాధాన్యతను, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. అర్ధాంతరంగా తొలగించడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. 20 ఏళ్లకు పైగా పనిచేసిన తమను తొలగించడం అన్యాయమన్నారు. ఈ సమయంలో ఎటువంటి ఉపాధి కూడా దొరికే అవకాశం లేదన్నారు.

6న జాబ్ మేళా

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో ఈ నెల 6న జాబ్‌మేళాను నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి అధికారి హరీష్‌చంద్రప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పేరుమాళరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో యాక్సిస్ బ్యాంక్, పిఎన్‌బి మెట్ లైఫ్, లక్ష్మి హ్యుండాయ్ కంపెనీలు హాజరుకానున్నాయని ఆయన తెలిపారు. వీటిలో గల వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి 10వ తరగతి, ఐటిఐచ, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన 19 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హాజరయ్యేవారు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registrationలో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్, రాజమహేంద్రవరం వద్దకు జిరాక్సులతో రావాలన్నారు. మరిన్ని వివరాలకు 9988853335, 8712655686, 8790118349, 8790117279 నంబర్లను సంప్రదించాలన్నారు.

రోగులకు అన్నదానం

నిడదవోలు : విశ్రాంత అగ్ని మాపక అధికారి నక్కా నారాయణమూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నక్కా రమేష్ రాజు, కుమార్తె నక్కా ఝాన్సీరాణి నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు శుక్రవారం అన్నదానం చేశారు. తొలుత తండ్రి చిత్రపటానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **రాజమహేంద్రవరం** ప్రభుత్వ బాలికల పాఠశాలలో కెవిపిఎస్, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. నాయకులు జువ్వల రాంబాబు, బి.పూర్ణిమరాజు, వి.రాంబాబు, ఎన్.రాజా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకులు జువ్వల రాంబాబు మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, చదవడమే కాదు పోరాటాలు కూడా చేయగలరని నిరూపించిన దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె చేసిన సామజిక సేవా కార్యక్రమాలు, పోరాటాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రాజేష్, మధు, రాజా పాల్గొన్నారు.

స్థానిక ఆర్ట్స్ కళాశాలలో సావిత్రీబాయి పూలే విగ్రహానికి ప్రిన్సిపల్, అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని అన్నారు. ఆమె జీవిత విశేషాలను వివరించారు. ఉపాధ్యాయ రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ ఆశ్లేష, నిషా రామచంద్రన్, డాక్టర్ కె.జ్యోతిలను పురస్కారాలతో సత్కరించారు. **రాజానగరం** కొత్త కాలనీలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జనిపల్లి సత్తిబాబు ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దళితులు, ఆదివాసీ, మైనారిటీల అభివృద్ధికి ఆమె ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ మేకల లక్ష్మీపతిరావు, తదితరులు పాల్గొన్నారు. **నిడదవోలు**లో స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్లో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు భయ్యా వెంకటరావు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్తమ సేవలందించిన హెచ్ఎం కె.కష్ణకుమారి, ఉపాధ్యాయిని యు.హేమలత, లెక్చరర్ చీలి మేఘనలకు సావిత్రీబాయి పూలే సేవా పురస్కారాలు అందించారు. వంద మంది పేదలకు దుప్పట్లు, చీరలను పంచారు. **గోపాలపురం** మండలంలో వివిధ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. భీమోలు ఎంపియుపి పాఠశాల హెచ్ఎం బి.తేజస్విని మాట్లాడుతూ ఏరంగలోనైనా వ్యక్తులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. సావిత్రిబాయిని విద్యార్థినిలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. హెచ్ఎం తేజస్వినిని విద్యార్థులు,విద్యాకమిటి సభ్యులు తల్లితండ్రులు ఘనంగా సత్కరించారు. **నల్లజర్ల** మండలం దూబచర్ల గ్రామంలో స్థానిక శ్రీ సంఘమిత్ర విద్యాలయలో సావిత్రీబాయి పూలే స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. టీచర్ నరెడ్ల చందనను సత్కరించారు. **పెరవలి** మండలంలోని ఖండవల్లి ఉన్నత పాఠశాల, కానూరు ఎంపిపి-3 పాఠశాలలో సావిత్రి బాయిపూలే జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు గుమ్మపు చిత్రసేన్, బి.జాన్, హెచ్ఎం షేక్ మస్తాన్, ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చంద్ అధ్యక్షతన సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్.రామాంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

రాజమహేంద్రవరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సావిత్రీబాయికి నివాళులర్పిస్తున్న నాయకులు, విద్యార్థినులు

ఆర్ట్స్ కళాశాలలో...

పోలీసులు అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్‌పి నరసింహకిషోర్

గేమ్ చేంజర్ ఈవెంట్‌కు భారీ బందోబస్తు

ప్రజాశక్తి- కడియం

కడియం మండలంలోని వేమగిరి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్థలంలో శనివారం సాయంత్రం జరుగబోయే గేమ్ చేంజర్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి నరసింహ కిషోర్ తెలిపారు. బందోబస్తు డ్యూటీ నిమిత్తం పోలీసు అధికారులు అందరూ హాజరయ్యారన్నారు. ఆఫీసర్స్ అందరికీ తగిన సూచనలు ఇచ్చామన్నారు.

అదుపులో మైనర్ గ్యాస్ లీకేజీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంగర గ్రామ సమీపంలోని ఒఎన్‌జిసికి చెందిన మండపేట ఫీల్డ్‌లోని బావి క్లస్టర్ ఎండిఎఫ్‌సి వద్ద చిన్నపాటి గ్యాస్ లీకేజీని అదుపులోకి తీసుకొచ్చామని, ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదని ఇడి అసెట్ మేనేజర్ శాంతనుదాస్ తెలిపారు. పరిస్థితిని నిరంతరం అసెట్ మేనేజర్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు మరియు ఒఎన్‌జిసి సీనియర్ అధికారులు ప్రదేశాన్ని సందర్శించారు. తన అన్ని కార్యకలాపాల్లో ఒఎన్‌జిసి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అసెట్ మేనేజర్ చెప్పారు.

ఆప్కో చేనేత వస్త్రాలపై భారీ ఆఫర్లు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరంరూరల్

తూర్పు గోదావరి జిల్లాలోని ఆప్కో విక్రయశాల్లో ఎంపిక చేసిన చేనేత వస్త్రాలపై 50శాతం డిస్కౌంట్‌ను అమలు చేయనున్నట్లు మండల వాణిజ్య అధికారి బి.హరిప్రసాదరావు తెలిపారు. జిల్లాలో ఆప్కో విక్రయశాలలలో లాలాచెరువు, హాండ్ లూమ్ హౌస్ రాజమండ్రి, జెండా పంజా రోడ్ రాజమండ్రి , కోటగుమ్మం రాజమండ్రి, గోకవరం హాండ్లూమ్ హౌస్ శివజ్యోతి థియేటర్ వద్ద , రాజమండ్రి లో గల ఆప్కో విక్రయశాలల్లో ఈ ఆఫర్లు అందిస్తామన్నారు. జిల్లా ప్రజలందరూ ఆప్కో విక్రయశాలలు సందర్శించాలన్నారు. బందరు, వెంకటగిరి,మాధవరం, చీరాల, ఉప్పాడచీరలు, షర్టింగ్, దోవతులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ వంటివి అందుబాటులో ఉన్నాయన్నారు.

కోడిపందేలు నిర్వహించరాదు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - తాళ్లపూడి

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడి పందేలు నిర్వహించే భూముల యజమానులకు నోటీసులు జారీ చేస్తామని కొవ్వూరు ఆర్‌డిఒ సుస్మితరాణి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి పండుగను జూదాలకు దూరంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో కోడి పందేలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. బోట్స్‌మ్యాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇసుక ర్యాంపులను నిర్వహించేందుకు నిబంధనలను మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట తహశీల్దార్ రవీంద్రనాథ్, డిటి భారతి, ఆర్ఐ రామకృష్ణ ఉన్నారు.

బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి- తాళ్లపూడి

కిశోర బాలికల జీవన విధానంపై తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సిడిపిఒ మమ్మీ అన్నారు. కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ కార్యాలయంలో అంగనవాడీలు, సచివాలయ ఉద్యోగులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరక్కుండాచూడాలన్నారు. బాలికల నడవడికపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా క్రాంతి, రాజకుమార్ వ్యవహరించారు.

కార్టూ'నిజం'

ఖైదీలతో కిక్కిరిసిన కారాగారం

విశాఖ కేంద్ర కారాగారం పరిమితి 914 మంది మాత్రమే. ప్రస్తుతం 2,078 మంది జైల్లో ఉన్నారు.

సత్యదేవ నర్సరీని సందర్శించిన తెలంగాణ అధికారులు

ప్రజాశక్తి- కడియం

మండలంలోని కడియపులంక శ్రీ సత్యదేవ(పుల్లా చంటియ్య) నర్సరీని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ సాగర్, రాజమహేంద్రవరం ఫారెస్ట్ హెడ్ ఆనందరావు, 40 మంది 26వ బ్యాచ్ ఫారెస్ట్ సెషన్ ఆఫీసర్లు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ సాగర్ మాట్లాడుతూ దేశ, విదేశీ ఉద్యానవన సంపద ఒకేచోట నిక్షిప్తమైన ఏకైక ప్రదేశం కడియం అన్నారు. ఇక్కడ ఉన్న, కొన్ని వేల రకాల మొక్కలజాతులు వాటి శాస్త్రీయ నామాలు గురించి క్షుణ్ణంగా తెలుసుకోవచ్చన్నారు. ఉద్యానవన శిక్షకులకు, తెలంగాణ అటవీశాఖ తెలంగాణ రాష్ట్రంలోని అడవులను అభివృద్ధి చేయడంకోసం ఈ ప్రదేశాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. అందుకే తాము ఏర్పాటు చేసే విజ్ఞాన పర్యటనల్లో తప్పనిసరిగా కడియం ప్రాంతాన్ని ఎప్పుడూ ఎంచుకుంటామని తెలిపారు. ఈ నర్సరీలో ఉత్పత్తి అయ్యే కొన్ని రకాల మొక్కల వివరాలను నర్సరీ అధినేత పుల్లా పెద్ద సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సరీ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఆతిథ్యానికి వారంతా కృతజ్ఞతలు తెలిపారు.

సత్యదేవ నర్సరీలో తెలంగాణా అటవీశాఖ సిబ్బంది

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం 10 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది నుంచి మంజూరైన రూ.5,95,655 విలువ చేసే చెక్కులను శుక్రవారం కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అందించారు. అన్నమరెడ్డి చౌదరిరావు, కొండేపాటి సరోజిని, కంటిపూడి అమ్మిరాజు, కొత్తూరి చక్రి, షేక్ వల్లింభి, అతుకూరి సత్యనారాయణ, తాళ్లూరి శివరామకృష్ణ, మానేపల్లి ఎన్‌వి.సాయికుమార్, తద్రు అరుణ్‌కుమార్, దాపర్తి సుబ్బలక్ష్మిలకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీరామ్‌చౌదరి, ఆళ్ల హరిబాబు, బొల్లిన శివనాగేంద్ర, ఈడుపుగంటి సుబ్బారావు, రాయపాటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

మాజీ సైనికుల సమ్మేళనానికి పిలుపు

ప్రజాశక్తి - సీతానగరం

మాజీ సైనికుల రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు కోసం ఆదివారం మంగళగిరిలో నిర్వహించే మాజీ సైనికుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని వంగలపూడికి చెందిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ నేవల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ సూరెడ్డి శివకుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు చేయని, చేయలేనీ మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా సిఎంకు, డిప్యూటీ సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగని దీటైన ఎపి స్టేట్ కమిటీ ఏర్పాటుకు మాజీ సైనికులు సహకరించాలన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

ప్రజాశక్తి - రామచంద్రపురం

దళిత యువకునిపై దాడి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. వివరాలు ఇవి.. తాటిపల్లి గ్రామానికి చెందిన రమేష్ వ్యవసాయ పనులు నిమిత్తం కట్ట గోవిందు పొలం సరిహద్దులో ఉన్న సమయంలో కట్టా గోవిందు, కట్టా రాజా, మేడిశెట్టి ఇజ్రాయిల్ అను వ్యక్తులు దాడి చేసి అతని మోటార్ సైకిల్ పై పెట్రోల్ పోసి నిప్పంటి నచ్చినట్లు ఎస్ఐ వివరించారు. .ఈ సంఘటన లో బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుడు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని దీనిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి ఇన్‌ఛార్జి డిఎస్పి టిఎస్ఆర్‌కె. ప్రసాద్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారి గైట్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మరణించాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడుకు చెందిన మంగం భరత్ చంద్ర(29), గొల్లపల్లి నాగేంద్ర బైకుపై శుక్రవారం ఉదయం కాకినాడ నుంచి తొర్రేడు వెళ్తున్నారు. గైట్ ఇంజినీరింగ్ కళాశాల సమీపానికి చేరుకునే సరికి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో భరత్ చంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన నాగేంద్రను 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

కత్తితో బెదిరించి దోపిడీ చేసిన వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి-పిఠాపురం

కత్తితో చంపుతామని బెదిరించి దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ నెల 2న మధ్యాహ్నం ఉప్పాడ రైల్వే గేట్ దగ్గర పూర్ణా అన్నపూర్ణ థియేటర్ రోడ్డు సందులో లక్ష్మీ నరసాపురం గ్రామానికి చెందిన బి.వెంకటరమణను ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి కత్తితో చంపుతామని బెదిరించి ఆయన వద్ద నుంచి ఒక బంగారం గొలుసు, రూ.500 బలవంతంగా లాక్కుని పరారయ్యారు. దీనిపై అందిన ఫిర్యాదుపై ఎస్ఐ మణికుమార్, సిబ్బంది స్థానిక రథాలపేటకు చెందిన పి.గంగాధర్, మంగితుర్తి గ్రామానికి చెందిన డి.ఆనంద్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుండి బంగారం గొలుసు రికవరీ చేశామని, కత్తిని, బైకును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ ఐ మణికుమార్, సిబ్బంది ఉన్నారు.

గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్

ప్రజాశక్తి-గొల్లప్రోలు

అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని చందుర్తిలో పుష్కర కాలువ నుంచి ఇంటి పునాది లోనికి అని అక్రమంగా తరలిస్తున్న రెండు గ్రావెల్ ట్రాక్టర్లను శుక్రవారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు.

సారా బట్టీలపై ఎక్సైజ్ దాడులు

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని లచ్చిరెడ్డిపాలెంలో కాకినాడ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదేశాలతో తుని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వై.పట్టాభి చౌదరి తన సిబ్బందితో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సారా తయారీకి ఉపయోగపడే 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ దొరరాజు

అశ్లీల నృత్యాల కేసులో 13మంది అరెస్ట్

ప్రజాశక్తి- మండపేట

మండపేటలో అశ్లీల నృత్య ప్రదర్శన కేసులో 13 మందిని అరెస్టు చేశామని మండపేట టౌన్ ఇన్‌ఛార్జి సిఐ పి.దొరరాజు తెలిపారు. మండపేట టౌన్ పోలీస్ స్టేషన్‌లో టౌన్ ఎస్ఐ హరికోటిశాస్త్రితో కలిసి శుక్రవారం రాత్రి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నెల 31వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో స్థానిక గొల్లపుంత రోడ్డులోని ఆర్ఆర్ ఓం సిటీ లేఔట్‌లో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అశ్లీల నృత్య ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 2న తమకు అందిన విశ్వసనీయ సమాచారం, వీడియోల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు సాగించామన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు వెల్పుల ముత్తు, దొమ్మేటి శంకర్రావు, తోట వీరవెంకటసత్యనారాయణ, కొప్పిశెట్టి కిరణ్‌కుమార్, నాగల దుర్గారావు, కొత్తపల్లి కళ్యాణ్‌కుమార్, పెనుమర్తి విజయసత్యఆనందచౌదరి, మెర్ల వెంకటేశ్వరరావు, చెల్లి మురళీబాబు, యర్రంశెట్టి సర్వేష్‌లను అరెస్టు చేశామన్నారు. మరో ముగ్గురు హిజ్రాలను సైతం అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరికి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. ఈ కేసులో కొమ్ము రాంబాబు, పాలచర్ల శ్రీ హరిలను అరెస్టు చేయాల్సి ఉందన్నారు.

డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

బందపురం హైవే వద్ద డివైడర్‌ను ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జక్కం సుశీల్‌తేజస్ తన స్నేహితుడు పొట్రూ లోకేష్‌తో కలిసి మోటార్ వాహనంపై విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్నారు. వేగంగా నడపడంతో బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో జక్కం సుశీల్‌తేజస్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి ఇచ్చిన సుమాచారం మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు

సైన్స్ ఒలింపియాడ్‌లో శ్రీ మహతి విజయభేరి

ప్రజాశక్తి - సీతానగరం

విద్యార్థులతో యాజమాన్యం

నేషనల్ సైన్స్ఒలింపియాడ్ పరీక్షలో శ్రీ మహతి విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించి విజయభేరి మోగించారనికాటవరం శ్రీ మహతి హైస్కూల్ కరస్పాండెంట్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన సైన్స్ ఒలింపియాడ్ పౌండేషన్ నిర్వహించిన ఈ పరీక్షలో శ్రీ మహతి స్కూల్‌కు చెందిన 45 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. 34 మంది విద్యార్థులు లెవెల్-2కి ఎంపికయ్యారన్నారు. ఇంటర్నేషనల్ స్థాయిలో బెస్ట్ 9వ ర్యాంకును ఆరుగురు విద్యార్థులు సాధించారని ఐఐటి అకడమిక్ డైరెక్టర్ ఎ.రాంప్రసాద్ తెలిపారు. ప్రతి ఏడాదీ శ్రీ మహతీ విద్యార్థులు కాంపిటేటివ్ ఒలింపియాడ్ పరీక్షల్లో ర్యాంకులు, అవార్డులు సాధిస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను శ్రీమహతీ యాజమాన్యం అభినందించింది.

కుసుమకు ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం



అవార్డు అందుకుంటున్న కుసుమ

మండలంలోని కాల్దరి పాఠశాల నెంబర్-3లో ఎస్‌జిటిగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయిని కుసుమకు ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు దక్కింది. సావిత్రి బాయ్ పూలే జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం విజయవాడలో భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఈ అవార్డును అందుకున్నారు. సినీతార రేణు దేశాయ్, హాస్యనటుడు బ్రహ్మానందం చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రయోగాత్మకంగా విద్యను బోధించడం వంటి కార్యక్రమాలను నిర్వహించినందుకు ఈ అవార్డు దక్కిందన్నారు. అవార్డుకు తనను ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎస్‌సిల్లో చేర్చాలని బేడ, బుడగ జంగాల వినతి

ప్రజాశక్తి - పెరవలి

తమను ఎస్‌సిలో చేర్చి న్యాయం చేయాలంటూ బేడ, బుడగ సంఘం నాయకులు, సభ్యులు బిఎస్‌పి ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ డి.అచ్యుతకుమారికి వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ నుంచి పెరవలి గ్రామానికి 100 వరకూ బేడ బుడగ జంగాల కుటుంబాలు ఉన్నాయన్నారు. తెలంగాణలో తామంతో ఎస్‌సిలుగా ఉన్నామన్నారు. ఇక్కడ మాత్రం బిసి-ఎగా గుర్తిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌సి కులాల సోషల్ ఆడిట్ జరుగుతుందన్నారు. తమ గ్రామంలోని జాబితాలో తమ పేర్లు లేవన్నారు. ఎస్‌సి 59 ఉప కులాలలో నెం-9లో తమ కులాన్ని పొందుపర్చారన్నారు. 60 ఏళ్లుగా ఇక్కడే స్థిరపడ్డామని తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మురుగు నీటి బోదెలో పూడిక తీయించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పాలంగిలో మురుగునీటి బోదె పూడుకుపోయిందని, దీని వల్ల పంటలను నష్టపోతున్నామని వెంటనే పూడిక తీయించాలని రైతులు కోరారు. మండలంలోని పాలంగి, కె సావరం గ్రామాలలో శుక్రవారం తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలంగి గ్రామానికి చెందిన కౌలు రైతు వెంపాటి వెంకటేశ్వరరావు మాట్లాడారు. బోదె సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొక్కా శ్రీనివాస్, రీ సర్వే డిటి ఎం.హరిప్రసాద్, మండల సర్వేయర్ జి.శ్రీనివాసరావు, దేవాలయ ఇఒ ఎంవి.రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

నినదిస్తున్న కార్మికులు

49వ రోజుకు జీడిపిక్కల కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

చిన్నింపేట జీడిపిక్కల కార్మికులు నిరసన శుక్రవారం 49వ రోజుకు చేరుకుంది. కార్మికులు యాజమాన్య, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కార్మికులు ఫ్యాక్టరీ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ యాజమాన్యం చట్ట వ్యతిరేకంగా పరిశ్రమను మూసివేసి వెళ్లిపోయిందని, అనుమతులు లేకుండా మూసివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. పలుసార్లు అధికారులకు, నాయకులకు మొర పెట్టుకున్నా వారిలో స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కార్మికులకు ఉపాధి కాపాడాలని ఉన్న పరిశ్రమను అవసరమైతే ప్రభుత్వం తీసుకొని నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎ.వీరబాబు, గోవిందు, కృష్ణారావు, ధర్మాజీ, ఒ.దుర్గప్రసాద్, గోపి, లోవరాజు, శివ,జయలక్ష్మి, అన్నపూర్ణ, ఒ.దుర్గ, చంటి పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్శిటీని సందర్శించిన సినీ ప్రముఖులతో చైర్మన్ శేషారెడ్డి

'ఆదిత్య'ను సందర్శించిన సినీ ప్రముఖులు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీని శుక్రవారం తెలుగు సినీ ప్రముఖులు సందర్శించారు. ప్రముఖ దర్శకుడు బి.గోపాల్, ఎ.కోదండ రామిరెడ్డి, సినీ ఛాయాగ్రాహకుడు డాక్టర కెఎల్.నారాయణ, ఎస్.గోపాల్ రెడ్డి, ప్రముఖ సంగీత దర్శకులు కోటి తదితరులు ఆదిత్య యూనివర్సిటీని సందర్శించారు. వీరికి ఆదిత్య అధినేత యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకతి ఒడిలో ప్రశాంత వాతావరణంలో ఉన్న ఆదిత్య యూనివర్సిటీ ఎంతో బాగుందని, ఇది అనతి కాలంలోనే భారత దేశంలోనే గొప్ప యూనివర్సిటీగా పేరు ప్రతిష్టలు పొందుతుందని తెలిపారు.

మరిన్ని గిడ్డంగుల నిర్మాణానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి - సామర్లకోట

గిడ్డంగుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

మార్కెట్ కమిటీ స్థలాల్లో రైతులు ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు మరిన్ని గిడ్డంగులు నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం సామర్లకోటలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ నిర్మించిన నూతన గిడ్డంగుల సముదాయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. రూ.10.3 కోట్ల వ్యయంతో 3.94 ఎకరాల విస్తీర్ణంలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ గిడ్డంగిని నిర్మించారు. పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి అచ్చెన్నాయుడు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఎంఎల్ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజలు విజ్ఞతతో ఓటు వేసి వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని తిరిగి బతికించారని, 22 మంది ఎంపీలను గెలిపించడంతో కేంద్రంలో మన గౌరవం పెరిగి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటోందన్నారు. దివాళా తీసిన ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ, సూపర్ సిక్స్ హామీలన్నిటినీ ఒక్కటొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రూ.5 వేల కోట్ల నిధులతో గ్రామాల్లోని రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేస్తున్నామని, రూ.1200 కోట్ల నిధులతో రాష్ట్రంలో గుంతలు పడిన రోడ్లన్నిటినీ ఈ సంక్రాంతి పండుగనాటికి చక్కదిద్దే పనులు చురుకుగా జరుగుతున్నాయన్నారు. పాఠశాలలు తెరిచేలోపే లోపే తల్లికి వందనం కార్యక్రమం క్రింద ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ రూ.15 వేల ఇవ్వనున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నచోట్ల, మార్కెట్ కమిటీ స్థలాలలోను మరో 7 లక్షల టన్నుల గిడ్డంగులను నిర్మిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ యండి జి.సురేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, పేరాబత్తుల రాజశేఖర్, కటకంశెట్టి ప్రభాకర్, పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్ (బాబు)పాల్గొన్నారు.

మందుబాబులు ధ్వంసం చేసిన పైపు

మందుబాబులకు అడ్డాగా అంగన్‌వాడీ కేంద్రం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం సెక్టార్ 2లోని 12వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రం మందుబాబులకు అడ్డాగా మారింది. రాత్రి సమయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడ మద్యం సేవిస్తున్నారు. మద్యం సీసాలతో పాటు, బిర్యానీ ప్యాకెట్లు, ఖాళీ గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు, కవర్లను అక్కడే వేస్తున్నారని అంగన్‌వాడీ సిబ్బంది తెలిపారు. మలవిసర్జన కూడా వరండాలోనే చేస్తున్నారని తెలిపారు. కేంద్రం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని వాపోతున్నారు. ఇక్కడ నిర్మించిన ఇంకుడు గుంతకు సంబంధించిన నీటిపైపులను సైతం ధ్వంసం చేశారన్నారు. విషయాన్ని నాయకుల దృష్టికి తీసుకెళ్లామని, వారు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు.

నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. 5,425 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నామన్నారు. శనివారం స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు సమక్షంలో దీన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

గేమ్ చేంజర్ ఈవెంట్ ఆహ్వాన కమిటీ చైర్మన్‌గా రామకృష్ణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రాజమహేంద్రవరంలో జరిగే గేమ్ చేంజర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఆహ్వాన కమిటీ చైర్మన్‌గా తనను నియమించినట్లు ఆలిండియా చిరంజీవి యూత్ వైస్ ప్రెసిడెంట్ కటకం రామకృష్ణ శుక్రవారం తెలిపారు. ఆయన చిరంజీవి కుటుంబానికి సన్నిహితంగా ఉంటూ, చిరంజీవి నిర్వహించే అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద ఈవెంట్ కు తనను ఎంపిక చేసిన గేమ్ చేంజర్ సినిమా యూనిట్‌కు, ఆలిండియా చిరంజీవి యూత్ ప్రెసిడెంట్ రమణం స్వామినాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

14 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో ఇప్పటి వరకూ 14 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తి చేశామని తహశీల్దార్ డి.అచ్యుతకుమారి ఎతలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. 50 శాతం అర్జీలను పరిష్కరించామన్నారు. 8 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం ఖండవల్లి గ్రామంలో రీ సర్వే జరుగుతుందన్నారు. దీని కోసం 11 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కుల గణన పబ్లికేషన్‌కు సంబంధించి జనవరి 7లోపు అభ్యంతరాలు తెలపాలన్నారు.

నాగమణిని సత్కరిస్తున్న ఎంఇఒలు

బహుముఖ ప్రజ్ఞాశాలి నాగమణి

ప్రజాశక్తి- కడియం

బహుముఖ ప్రజ్ఞాశాలి నాగమని అని ఎంఇఒ మణికుమార్ అన్నారు. సావిత్రి బాయి పూలె జన్మదినోత్సవం, మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని వేమగిరి తోట ఎంపిపి స్కూల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయనియాతం నాగమణిని ఎంఇఒలు మణికుమార్, నాగేశ్వరరావు, సర్వ శిక్ష ఇంజినీర్ వీరభద్రరావు, హెచ్ఎం కె.జయరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తొలుత సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలో ఆరు ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు స్టడీ మెటీరియల్‌ను అందించారు. తాళ్లపూడి పాఠశాల హెచ్ఎం సుబ్బలక్ష్మి, వేగేశ్వరపురం పాఠశాల హెచ్ఎం బాలామణి, గజ్జనం హెచ్ఎం మోహన్, అన్నదేవరపేట హెచ్ఎం అర్జున్‌రావు, పెద్దేవం హెచ్ఎం నాగేంద్ర, మలకపల్లి హెచ్ఎం వాసవిలకు స్టడీ మెటీరియల్ అందజేశారు.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
O.S. 92/2023

Between:
1) Chowdari Rajesh and another. .....Plaintiffs.
And:
1) Chowdari Adinarayana and 5 others. ...Defendants.
To,
D4) Chowdari Syamalarao, S/o late Narasimhappadu, Flat No: 303, Madhuravanam Apartments, Near Car Shed, Madhurawada, Visakhapatnam Town and District.
D5) Chowdari Venkata Satyanarayana, S/o late Narasimhappadu, C/o Door No: 3-20-4, Ramamohanraja Nagar, NR Kota, Kakinada, East Godavari District.

NOTICE

Please take notice that the above suit filed by the plaintiff against you for specific performance of agreement of sale, which stands posted to **27-01-2025** for your appearance and notice to you. So you pleased attend on the said date at about **10-30 A.M.,** before the above court by personally or through your agent, otherwise the matter will be decided in your absence.

CHIGURUPALLI RAMA MOHAN
ADVOCATE,
SRIKAKULAM, CELL: 9440116221.

యానాం వార్తలు

పూల మొక్కలను పరిశీలిస్తున్న మల్లాడి కృష్ణారావు

ఫల పుష్ప ప్రదర్శన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

యానాంలో జనవరి 6,7,8 తేదీల్లో నిర్వహించే 21వ యానాం ప్రజా ఉత్సవాలు, 23వ ఫల పుష్ప ప్రదర్శన ఏర్పాట్లను పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గతం కంటే మరింత ఆకర్షణీయంగా ఉండేందుకు పలు రాష్ట్రాల నుండి వివిధ రకాల మొక్కలను రప్పిస్తున్నారు. పూణే నుంచి తీసుకొచ్చిన మొక్కలను మల్లాడి పరిశీలించారు. ప్రజా ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పుదుచ్చేరి గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

ప్రజాశక్తి - యానాం

యానాం అంబేద్కర్ నగర్‌లోని శ్రీ దీనపోషక సమాజంలో భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయిని, సంఘసంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. దీనపోషక సమాజంలో ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జనమిత్ర సంపాదకులు పొనుగుమట్ల విష్ణు మూర్తి మాట్లాడారు. ఈ సభలో విశ్రాంత పరిపాలనాధికారి నామాడి అప్పారావు, విశ్రాంత పుదుచ్చేరి ఉన్నతాధికారి గిడ్డి బలరాం, విశ్రాంత బ్యాంకు అధికారి పండు సిద్దార్థ కుమార్, విశ్రాంత అధ్యాపకులు వలీబాబా, దుగ్గిదుర్తి అనిత, తదితరులు ప్రసంగించారు. నల్లా సూర్యప్రకాశరావు, కాకి నాగేశ్వరరావు, కోరుకొండ రాజేంద్రప్రసాద్, నక్కల సుబ్బన్న, గుర్రపు ప్రహ్లాదుడు, సికిలే జయరాం, సబ్బతి శ్రీనివాస్, పెట్టా హరి పాల్గొన్నారు.

వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలోని వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ఎసి రిపేరు, ఇన్‌స్టాలేషన్, గీసర్ రిపేరు, టివి రిపేరు, ఇన్‌స్టాలేషన్, వాషింగ్ మెషీన్ రిపేరు చేసేవారు, బ్యూటీషియన్, సెలూన్ సర్వీసెస్ తదితర సేవలు అందించేవారికి నైపుణ్య అభివృద్ధి శిక్షణ(ఎన్ఎస్‌డిసి) ద్వారా ఇవ్వనున్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకూ నగరపాలక సంస్థలోని మెప్మా కార్యాలయంలో వివరాలను నమోదు చేయించుకోవాల్సి ఉంది. వివరాలకు 8008618325, 9391050195 నెంబర్లను సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పాన్ కార్డు, యూనియన్ ఐడి కార్డుల జిరాక్సులు, కుటుంబంలో మహిళలు డ్వాక్రా గ్రూప్‌లో ఉంటే వారి సంఘం పేరు జతపరచి రిజిస్టరు చేసుకోవాలని తెలిపారు.

దస్తావేజు పోయినవి

మా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం, శ్రీనివాస నగర్, అంబేద్కర్ స్ట్రీట్, డో.నెం.2-11రు కాపురస్తులు దేరెడ్డి చంద్రశేకర్ గారి భార్య **దేరెడ్డి వెంకట లీలావతి** గారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు ది.27-02-2013వ తేదీన కాకినాడ అర్బన్, రామకృష్ణారావుపేట నివాసితులు చిన్నపల్లి నరసింహారెడ్డి గారి భార్య చిన్నపల్లి తలుపులమ్మ గారి వద్ద నుండి కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం.**1869/2013** (SRO కాకినాడ)ను జిరాక్స్ నిమిత్తం ది.**01-01-2025**వ సం॥రం తేదీన మా క్లయింటు ప్లాస్టిక్ సంచిలో ఉంచుకొని వారి ఇంటి నుండి ఇంద్రపాలెం గ్రామం, ఇంద్రపాలెం బ్రిడ్జి దగ్గర గల నెట్ & నెట్ జిరాక్స్ షాపు దగ్గరికి వచ్చి చూసుకొనగా సదరు దస్తావేజు కనిపించలేదు.

కావున ఎవరికైనా ఈ దస్తావేజు దొరికిన యెడల నాకు గాని, మా క్లయింటుకు గాని అందజేయగలరు. అందజేసిన వారికి తగిన పారితోషకం యివ్వబడును.

గెద్దాడ వెంకట దుర్గా ప్రసాద్
అడ్వకేట్-నోటరీ, డో.నెం.65-1-6/1
నరసన్న నగర్, కాకినాడ-3, సెల్: 9440314677

In the Court of the IInd Additional Junior Civil Judge at Kakinada
O.S. No.429/2020

Beetween :-
Canara Bank (Previously Syndicate Bank) Rep. by.itsSenior Branch Manager, Dairy farm centre, Branch, Kakinada **...Plaintiff**
and
Narla Srihari and another **... Defendants**
To
D1) Narla Srihari S/o. (Late) Adhinarayana,R/o. D.No.6-238/1, Income Tax Colony, Sarpavaram, Kakinada, Kakinada Dist.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని సార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-01-2025** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆ రోజు ఉదయం గం॥**10:30** ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

V. Venkata Ramana Murthy
Advocate, Kakinada
Cell : 9866033899

IN THE COURT OF THE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE :KAKINADA
O.S. NO. 1248/2019

Between:-
Dadala China Satyanarayana, **...Plaintiff**
And
1. Mortha Abbulu,and another **...Defendants**
1. Mortha Abbulu, S/o Narasimhulu, Hindu, HC Quarter No.60, 3rd APSP, Kakinada, East Godavari District.
2. Mortha Ramadevi, W/o Abbulu, Hindu, HC Quarter No.60, 3rd APSP, Kakinada, East Godavari District

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాద్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.07-02-2025** వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥**10.30**ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
K.V.S.V.Lakshmaji Rao
అడ్వకేట్, కాకినాడ సెల్:9866211196

IN THE COURT OF THE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE:KAKINADA
O.S. 390/2022

Between:
State Bank of India, Matam Center Branch, Samalkot represented by its Branch Manager **...Plaintiff**
And
1. Gampala Lakshmi Narayana
2. Chilaka Raju **...Defendants**
D2. Chilaka Raju, S/o Anjaneyulu, Hindu, Business, D.No.5-4-3, Agraharam, Pithapuram, East Godavari District.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-01-2025** వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥**10.30** ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
K.V.S.V.Lakshmaji Rao
అడ్వకేట్, కాకినాడ సెల్ 9866211196

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టు కొవ్వూరు
I.A.327/2022 in O.S.340/2022

బిట్వీన్:-
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బజార్ బ్రాంచి, కొవ్వూరు, రి॥ప్ర॥ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ **...పిటీషనర్/వాది**
Vs
1. శ్రీ కుసుమే నరశింహమూర్తి (died)
2. శ్రీ కుసుమే సరితా మార్గరేట్
3. కుమారి కుసుమే మహిమాషోలమిత్ **...రెస్పాండెంట్స్/ప్రతివాదులు**

1. శ్రీమతి కుసుమే సరితా మార్గరెట్,W/o. late నరశింహమూర్తి, డో.నెం. 13-7-11/1, 9వ వార్డు, కొత్తపేట, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
2. కుమారి కుసుమే మహిమాషోలమిత్, D/o. late నరశింహమూర్తి, డో.నెం. 13-7-11/1, 9వ వార్డు, కొత్తపేట, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
1,2, రెస్పాండెంట్స్/ప్రతివాదులు

పై నెంబరు గ్రంథములో ప్రతివాద్లుకి మరియు పిటిషనులో రెస్పాండెంట్కు ఎన్నిమార్లు సమన్లు జారీ చేసిననూ ఉద్దేశ్యపూర్వకముగా Return చేయు చున్నందున Substitute Service గా అమలుకు శ్రీ కోర్టు వారి ఆర్డర్స్ ప్రకారం **ది.10-01-2025** తేదీన ఉదయం **10.30**ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై దావాలో/పిటిషన్‌లో మా ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావా మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

M.V.S.RAMA RAO
Advocate & Nomary
Place: Kovvur Kovvur
26-12-2024 Cell:9701707620